


అవార్డులు సాధించిన పారిశ్రామికవేత్తలతో పురంధేశ్వరి తదితరులు

# వనరుల సద్వినియోగంతో సూపర్‌పవర్

**కవాడిగూడ:** మానవ వనరుల సద్వినియోగంతో భారత్ సూపర్ పవర్‌గా ఆవిర్భవించగలదని కేంద్ర మంత్రి పురంధరేశ్వరి అన్నారు. హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 38వ వార్షిక అవార్డుల ప్రదానోత్సవం శనివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఎక్స్‌పోటెల్‌లో ఘనంగా జరిగింది. మంత్రి ప్రసంగిస్తూ నేటి అవార్డు గ్రహీతలు రేపటి తరానికి మార్గదర్శకులు అవుతారని అన్నారు. ఉత్తమ మేనేజర్‌గా పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సి. హెచ్. అనంతరెడ్డి కేంద్ర మంత్రి నుంచి అవార్డు అందుకున్నారు. అదే విధంగా ఉత్తమ చిన్నతరహా పారిశ్రామిక వేత్తగా ఆర్కే హెయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వంక రవీంద్రనాథ్, ఉత్తమ చిన్న తరహా పారిశ్రామికవేత్తగా ఎంసీఎంఎల్ ప్రొటెక్షన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ ఏవీఎస్‌సీ ప్రసాద్, ఉత్తమ యంగ్ మేనేజరుగా ఈఎంఎస్‌టీ అండ్ యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సురజిత్ బెనర్జీ, ఉత్తమ హెచ్‌ఆర్ మేనేజరుగా పెన్నార్(ఇండియా) లిమిటెడ్ ఏజీఎం బి.విజయభాస్కర్‌రెడ్డి, ఉత్తమ ఐటీ ప్రొఫెషనల్‌గా ఎల్జీఎస్ గ్లోబల్ లిమిటెడ్ ఎండీ రావు కరుసాల, క్రక్స్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత హేమాజైన్, జీవిత కాలపు సాఫల్యం అవార్డును డీఆర్‌డీఓ రిసెర్చ్ డెవలప్‌మెంట్ చీఫ్‌కంట్రోలర్, సైంటిస్టు డా. ప్రహ్లాదలకు ప్రదానం చేశారు. నిర్వాహక సంఘం అధ్యక్షుడు నరేశ్ చంద్ర గెల్లీ, తాజా మాజీ అధ్యక్షుడు చల్లా కోదండరాం తదితరులు పాల్గొన్నారు.